క్లుప్తంగా

17న గుండె జబ్బులపై అవగాహన

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ రోడ్డు నం.4లోని ప్రసాద్ క్లినిక్‌లో 17వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు గుండె వ్యాధులు, సంబంధిత నొప్పులపై ఉచితంగా సలహాలు, చికిత్స అందించనున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. 2డీ ఎకోపై 50శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 8096000600లో సంప్రదించాలని కోరారు.

రంజాన్ తోఫాల పంపిణీ



రంజాన్ తోఫాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: రంజాన్‌ను పురస్కరించుకొని శుక్రవారం రంజాన్ తోఫాలను కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పంపిణీ చేశారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట మజీద్ దగ్గర ముస్లిం మహిళలకు తోఫాలను పంపిణీ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, మక్కాల నర్సింగ్‌రావు, హరినాథ్, ఎజాజ్, కర్రె జంగయ్య, ఖాదీర్, చందు, ఉదయ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతం

భాగ్యనగర్‌కాలనీ: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. వెస్టర్న్‌హిల్స్ ఫీడర్ పరిధిలోని అడ్డగుట్టలో శనివారం ఉదయం 8.30 నుంచి 9.30గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

ఆలయంలో చోరీ

మూసాపేట: ఫతేనగర్ డివిజన్ సమతానగర్‌లోని శ్రీ విశాలాక్షి అమ్మవారి ఆలయంలో గురువారం అర్ధరాత్రి దొంగలు హుండీ పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లారు. ఉదయం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీసీ ఫుటేజీలో చోరీ దృశ్యాలు రికార్డు అయ్యాయని భక్తులు తెలిపారు. అమ్మవారి మెడలో ఉన్న రోల్‌గోల్డ్ నగలను ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

హెచ్‌సీయూలో క్లీనప్ డ్రైవ్

రాయదుర్గం: సొంత క్యాంపస్‌ను శుభ్రం చేసుకోవాలని హెచ్‌సీయూ ప్రో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆర్‌ఎస్ సర్రాజు హెచ్‌సీయూ విద్యార్థులకు సూచించారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో పార్కు క్లీనప్ డ్రైవ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో క్లీనప్‌డ్రైవ్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు క్యాంపస్ పరిసరాలలో మార్పులు తీసుకొచ్చే బాధ్యతను తీసుకోవాలన్నారు. విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పార్కులో వ్యర్థాలు, చెత్తాచెదారంను తొలగించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బీంసింగ్, రాణిరత్నప్రభ, అరుణ, స్టూడెంట్ కోఆర్డినేటర్లు సాయి, అనురాగ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

జీవో.14 ప్రకారం జీతాలు ఇవ్వాలి



మూసాపేట: భరత్‌నగర్‌కాలనీలోని వాటర్ సెక్షన్ కార్యాలయం వద్ద శుక్రవారం డివిజన్ 9 మూసాపేట సెక్షన్ జలమండలి ఔట్‌సోర్సింగ్ యూనియన్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్టుకార్డులను పంపించారు. జీవో 14 ద్వారా జీతాలు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం ఇస్తున్న జీతాలు చాలటం లేదని తెలిపారు. ఈనెల 20వ తేదీ లోగా సమస్యను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వినయ్, రాజు, పోచయ్య, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్-2లోని టీవీఆర్ గీతాంజలి హైస్కూల్‌లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉన్నత తరగతులకు ప్రమోట్ అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డా.బీఆర్ అంబేడ్కర్‌కు ఘన నివాళులు

కూకట్‌పల్లి నియోజకవర్గ జంట సర్కిళ్ల పరిధిలో శుక్రవారం డా. బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు, ప్రతిపక్ష పార్టీల నాయకులు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేడ్కర్ భారతీయ న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త, దళిత హక్కుల కోసం పోరాడిన యోధుడు అని పేర్కొన్నారు. అంబేడ్కర్ తన జీవితంలో ఎక్కువభాగం అణగారిన వర్గాల కోసం అంకితం చేశారని కొనియాడారు. భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖమంత్రిగా, రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా, భారత రాజ్యాంగ శిల్పిగా వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రస్తుతం గౌరవప్రదమైన పదవులు పొందుతున్నామంటే అది అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లేనని పేర్కొన్నారు. ఆయన సేవలు ఎప్పటికీ మర్చిపోమన్నారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



నివాళులర్పిస్తున్న మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏనుగుల తిరుపతి



భవానినగర్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు సతీష్‌గౌడ్, శిరీష బాబూరావు, రవీందర్‌రెడ్డి



పీజేఆర్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



జేఎన్‌టీయూహెచ్‌లో.. వీసీ డా.కట్టా నరసింహారెడ్డి, రెక్టార్ గోవర్ధన్, మంజూర్‌హుసేన్, ఎస్సీ, ఎస్టీ సెల్ కో-ఆర్డినేటర్ డా. మాధవికుమారి



ఆర్‌టీసీ డిపోలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో రాష్ట్ర టెక్నాలజీ కార్పొరేషన్ చైర్మన్ జగన్మోహన్‌రావు, నపారి చంద్రశేఖర్



కేపీహెచ్‌బీ 4వ ఫేజులో.. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



కూకట్‌పల్లి దయార్‌గూడలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో వైఎస్‌ఆర్‌టీపీ రాష్ట్ర నాయకులు సంజీవరావు



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు మాధవరం కాంతరావు, పన్నాల హరీష్‌చంద్రారెడ్డి, వడ్డేపల్లి రాజేశ్వరరావు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ సభ్యుడు సత్యం శ్రీరంగం



అంబేడ్కర్ జయంతి ర్యాలీలో కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు



వెంకటేశ్వరనగర్‌లో.. కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ దేవదర్, డాక్టర్ నరేష్





గూడ్స్‌షెడ్ రోడ్డులో.. ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ శిరీష, శ్రావణ్‌కుమార్



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకుడు శంకర్ తదితరులు



అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు



దయార్‌గూడలో జరిగిన వేడుకల్లో మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు

‘పల్లెపల్లెకు ఓబీసీ... ఇంటింటికీ బీజేపీ’

కూకట్‌పల్లి: సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం కూకట్‌పల్లి డివిజన్‌లో ‘పల్లెపల్లెకు ఓబీసీ... ఇంటింటికీ బీజేపీ’కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల్లో సాధించిన విజయాలు, ఓబీసీల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను తెలిపే కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు ఎన్నో ప్రయోజనాలు చేకూర్చిందన్నారు. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కేవలం ముగ్గురు ఓబీసీలకు మాత్రమే చోటు కల్పించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ లీగల్‌సెల్ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు దిలీప్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మన్నే భాస్కర్, నాయకులు శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మాధవరం కాంతరావు

నేడు నిజాంపేట్ బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నిజాంపేట్: నిజాంపేట్ మేయర్ కొలన్ నీలారెడ్డి అధ్యక్షతన శనివారం ప్రగతినగర్‌లోని శ్రీకృష్ణ గార్డెన్స్‌లో నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరుగనుంది. ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ సమావేశానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మంత్రి మల్లారెడ్డి, ప్రభుత్వ విప్ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ హాజరుకానున్నారని తెలిపారు.

అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు

ఏసీపీ చంద్రశేఖర్



భాగ్యనగర్‌కాలనీ: మీడియా ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులపై తగిన చర్యలు తీసుకుంటామని కూకట్‌పల్లి ఏసీపీ ఎ. చంద్రశేఖర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కూకట్‌పల్లితో పాటు పలు ప్రాంతాల్లో ఇళ్లు కట్టుకుంటున్న.. బోర్లు వేసుకుంటున్న వారినే టార్గెట్ చేసి కొందరు వసూళ్లకు పాల్పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. కొత్తగా నిర్మాణాలు చేపట్టే భవనాల వద్దకు వచ్చి నిబంధనల పేరుతో కొందరు పాత్రికేయులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్‌టీఏ చట్టం కింద దరఖాస్తు చేసి బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని తెలిపారు. అటువంటి వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయటమే కాకుండా వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తమకు ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మురుగంతా గుంతలోకే...

దుర్వాసనతో తప్పని ఇబ్బందులు

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఐడీఎల్ చెరువు కట్ట కింద హబీబ్ నగర్‌కు వెళ్లే దారిలో ఉన్న బస్ పార్కింగ్‌లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ఈ ప్రాంతంలో ప్రైవేట్ బస్‌లను రాత్రి పార్కింగ్ చేస్తారు. అక్కడ సెప్టిక్ ట్యాంక్ నిర్మించకుండా ఓపెన్‌గా పెద్ద గుంత తీసి డ్రైనేజీలోకి వదిలేస్తున్నారు. అంతే కాకుండా బట్టలు, గిన్నెలు కడుకున్న నీరు ఇలా ప్రతి ఒక్కటి అందులోకే వదలటంతో కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. కనీసం సెప్టిక్ ట్యాంక్ నిర్మించినా లేదా డ్రైనేజీ లైన్‌లోకి కలిసినా ఇంత దుర్గంధం రాకపోవచ్చు. దుర్వాసన ఎంతలా ఉంటుందంటే చుట్టు పక్కల ప్రాంతాలకు సుమారు వంద మీటర్ల వరకు వస్తోంది. పక్కనే ప్రైవేట్ స్పోర్ట్స్ సెంటర్ ఉండటంతో అక్కడికి నిత్యం క్రికెట్, వాలీబాల్, షటిల్ ఆడేందుకు వస్తుంటారు. అక్కడికి తమ ఆరోగ్యం కాపాడుకునేందుకు వస్తే దుర్వాసనతో రోగాల భారిన పడే అవకాశం ఉందని వాపోతున్నారు. గ్రౌండ్‌లో కనీసం ఒక్క క్షణం ఉండలేకపోతున్నామని పేర్కొంటున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా తమ గోడును పట్టించుకోవటం లేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఐడీఎల్ చెరువు కట్ట కింద హబీబ్‌నగర్‌కు వెళ్లే దారిలో ఉన్న బస్ పార్కింగ్‌లో దుర్గంధం

సమస్యల వలయంలో

భరత్‌నగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్







ప్రమాదమని తెలిసినా పట్టాలు దాటుతున్న ప్రయాణికులు, భరత్‌నగర్ రైల్వే స్టేషన్‌లో తలుపులు లేకుండా ఉన్న బాత్‌రూమ్

మూసాపేట: భరత్‌నగర్‌లోని ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్‌లో పలు సమస్యలతో ప్రయాణికులు సతమతమవుతున్నారు. అక్కడున్న సమస్యలను ఎవరికి చెప్పాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఎంఎంటీఎస్ నగర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నది. నగర ప్రజలను సకాలంలో ఉద్యోగాలకు, కార్మికులను కంపెనీలకు వెళ్లేందుకు అనువుగా ఉన్న ప్రయాణమార్గం ఎంఎంటీఎస్ రైలు. మెట్రో, బస్సులు, ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు ఇలా ఎన్ని ఉన్నా ఎంఎంటీఎస్ రైలుకు ప్రత్యేక స్థానం ఉంది. కానీ ఆయా స్టేషన్‌లలో నెలకొన్న సమస్యలతో ప్రయాణికులు ఇబ్బందుల పాలవుతున్నారు.

◆ భరత్‌నగర్‌కాలనీ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ ఆవరణ అపరిశుభ్రంగా ఉంది. కంకర తేలి నడవడానికి కూడా ఇబ్బందిగా మారింది. మూగజీవాలు ఆవరణలోనే ఉండి అపరిశుభ్రంగా చేస్తున్నాయి. కనీసం వాటిని పంపించి దూరం చేసే వారు కూడా లేరు.

◆ స్టేషన్ ఆవరణలో ఉన్న విద్యుత్ హైమాస్ట్ లైట్లు వెలగక రాత్రి సమయంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

◆ స్టేషన్ టికెట్ కౌంటర్ వద్ద ఎండాకాలంలో మంచినీటి సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వేసవి కాలంలోనైనా మంచినీటిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

◆ బాత్‌రూమ్‌లు ఉన్నప్పటికీ వాటికి తలుపులు లేవు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లేందుకు కూడా తలుపులు లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారు.

◆ పట్టాలపై ప్రయాణికులు అటూ ఇటూ దాటకుండా చుట్టూ గోడ నిర్మాణం చేపట్టి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించినప్పటికి ప్రయాణికులు మాత్రం పట్టాలపై రాకపోకలు కొనసాగిస్తున్నారు. అక్కడ ఉన్న గేట్లను దాటి కొందరు, గోడ పక్క నుంచి పట్టాలపైకి వెళ్లేందుకు చిన్న దారి చేసుకొని వెళుతున్నారు. అయినా రైల్వే అధికారులు పట్టించుకోవటం లేదు.

◆ పలుమార్లు ఇదే విధంగా పట్టాలపై అజాగ్రత్తగా అటు ఇటు రాకపోకలు చేయటంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. అయినా ప్రయాణికులు అదేవిధంగా రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు కూడా తమకు పట్టనట్లుగా ప్రవర్తిస్తున్నారు.